VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 3 అక్టోబరు 2026

# ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

### ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు



రాయికల్, ( వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బాలె శేఖర్, గౌరవ సలహాదారుగా మచ్చ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా జూపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా దేశవేని జనార్ధన్, ఉపాధ్యక్షులుగా కైరం సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మెట్టపల్లి మహేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా అత్తినేని శంకర్, ఇసాక్ అబ్రహం, సత్యనారాయణ, తిరుపతి, ఆఫీస్, సాదిక్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి మహదేవ్, గౌరవ అధ్యక్షులు బోగ రవి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల రాజేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి ల ప్రత్యక్ష పర్యవేక్షణలో సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని, మండల వారిగా ఏ సమస్యలున్న పరిష్కరించడానికి ముందుంటామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు

### ఎడ్ల సంజీవ్, జిల్లా అధ్యక్షులు, టి యు డబ్ల్యూ జె....

నిజామాబాద్ : దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయులు మీడియా పరిశ్రమకు సంబంధించిన కీలకమైన, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ... ఐ జె యు పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా నిరసన తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా దేశ స్థాయిలో సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెండవ పత్రికా కమిషన్‌ను 1978లో నియమించగా, అది 1982లో తన నివేదికను సమర్పించింది. గత నాలుగు దశాబ్దాలుగా, 24/7 ప్రసార నెట్‌వర్క్‌లు, డిజిటల్ వార్తా వేదికలు, ప్రజా చర్చలను తీవ్రంగా ప్రభావితం చేసే సోషల్ మీడియా వ్యవస్థల ఆవిర్భావంతో భారత మీడియా రంగం అపూర్వమైన పరివర్తనకు లోనైంది.

పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పని చేసే పాత్రికేయుల కోసం చట్టబద్ధమైన రక్షణల పునరుద్ధరణ, పరిరక్షణ చట్టం చేయాలి. మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించాలని, ఉద్యోగులకు ఇచ్చిన విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకు రావాలని, వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి అరవింద్ బాలాజీ, కోశాధికారి సిరిగద ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి నర్సయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగాదాస్, సోషల్ మీడియా సభ్యులు దేవీదాస్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజ్, సాయిరాం, మురళి, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగామోహన్, దిచపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, బోధన్ డివిజన్ నృర్జి గంగులు పాల్గొన్నారు.



# హుగ్గెల్లిలో ఘనంగా గాంధీజయంతి ప్రజలప్రణాళికతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### గ్రామసభలో సర్పంచ్ పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్,వాయిస్ టుడే అక్టోబర్ 02: జహిరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఎస్ఐ రాజేందర్ రెడ్డిలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రారంభమైన సబ్ కీ యోజన – సబ్ కా వికాస్ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో భాగంగా సర్పంచ్ పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యం, పక్కా ప్రణాళికలతోనే గ్రామం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, ఎల్నినో ప్రభావాల నివారణకు ముందస్తు యాక్షన్ ప్లాన్, ఉపాధి హామీ పనుల విస్తరణ, గ్రామ పరిశుభ్రత, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (చెత్త సేకరణ-నిర్వహణ) తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటంతో పాటు, పలు సామాజిక సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనజహిరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, గ్రామ సమైక్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ మహిపాల్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ వర్డు సభ్యులు,సీనియర్ నాయకులు నర్సింహులు, కుమ్మరి.రాజు,రాజశేఖర్,అల్గి.సంజీవ్,సిద్దారెడ్డి, మరియు గ్రామపెద్దలు,మహిళలు, గ్రామస్తులు,వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ మండలం రామాజీపేట శివాజీ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షునిగా బేతి మల్లారెడ్డి ఉపాధ్యక్షునిగా అంబల్ల రాము రెడ్డి కోశాధికారిగా అయిండ్లేని భరత్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా అంబల్ల శివకుమార్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా అంబల్ల భూమా రెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఇద్దం తిరుపతిరెడ్డి, సూర విజయ రెడ్డి, ఇద్దం సుధీర్ రెడ్డి, అంబల్ల అర్జున్ రెడ్డి, బేతి మల్లారెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి, బేతి జగతి రెడ్డి, అంబల్ల రాజు రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బేతి మల్లారెడ్డి గారు మాట్లాడుతూ రెడ్డి సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై మరియు సంఘ అభివృద్ధికి దోహదపడతాని తెలుపుతూ పూర్వ కార్యవర్గం చేసిన కృషిని కొనియాడారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెడ్డి సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట రెడ్డి సంఘ సభ్యులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు



# డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లి

(భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 02 ) : పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ బృందాలతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 41 వాహనాలను గుర్తించారు. వీటిలో బైక్‌లు, ఆటోలు, ఒక బొలెరో వాహనం ఉన్నాయి. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. సమాజానికి హానికరమైన మూఢనమ్మకాలు, చేతబడి వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగే పశువుల అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిపి సుమారు 50 మంది పోలీసులు పాల్గొన్నారు.ద

# మూఢ నమ్మకాలతో నేరాలకు పాల్పడ వద్దు

### – సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్



హుజూర్ నగర్: అక్టోబర్,02 (వాయిస్ టుడే ప్రతినిధి) మూఢ నమ్మకాలతో నరబలి ఇవ్వడం లాంటి దారుణ నేరాలకు పాల్పడడం తద్వారా జైలు పాలు కావడం తగదని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ ఖైదీలకు హితవు చెప్పారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా హుజూర్ నగర్ సబ్ జైలులో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యూడీషియరి, పాత్రికేయ వ్యవస్థలు సమాజానికి నాలుగు స్తంభాలన్నారు. శాసన వ్యవస్థ చట్టాలను రూపొందిస్తే దానిని అమలు చేసే బాధ్యత ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ చూసుకుంటుందని ఈ రెండు వ్యవస్థలలో ఏమైనా లోపాలు ఉంటే న్యాయశాఖ సరిచేస్తుందని ఈ మూడు శాఖలలో ఉన్న లోపాలను పాత్రికేయ వ్యవస్థ బహిర్గతం చేస్తుందన్నారు. బ్రిటిష్ పాలకుల తప్పిదాలను ఎత్తిచూపుతూ వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి క్రమ పద్ధతిలో అహింస, శాంతి మార్గంలో ఉద్యమాన్ని నడపడం ద్వారా మహాత్మా గాంధీ స్వాతంత్ర సమరంలో సఫలీకృతులైరాని, అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పారధోలి భారత మాతకు స్వాతంత్రాన్ని ప్రసాదించారని ఆయన మహాత్మా గాంధీ సేవలను కొనియాడారు. గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన ఖైదీలకు ఆయన బహుమతి ప్రధానం చేసి ఖైదీలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ చెరుకూరి గౌతమ్, వైద్య అధికారి రవి కుమార్, ఉచిత న్యాయ సహాయ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, నాగరాజు నాయక్ ,వెంకటేష్ నాయక్, షమీనా, జైలు సిబ్బంది మంత్రిప్రగడ సీతా రామచంద్రరావు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పోలీస్, న్యాయశాఖ, జైళ్ల శాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మొగుడంపల్లి బీజేపీకు కొత్త సారథిమండల అధ్యక్షుడిగా నీలావలం జగన్ నియామకం

### పార్టీ బలోపేతం. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని నాయకులు ఆశాభవం

### నియామక పత్రం అందజేసిన సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి



జహిరాబాద్ వాయిస్ టుడే అక్టోబర్ 02: సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, మొగుడంపల్లి మండల నూతన బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన నీలావలం జగన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నౌబాద్ జగన్నాథ్, ఉపాధ్యక్షుడు గొల్ల భాస్కర్‌తో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నీలావలం జగన్‌కు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేస్తూ, మండలంలో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

సూర్యాపేట ,అక్టోబర్2: 157 వ గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్



కమిటీ గాంధీ జ్ఞాన సంస్థాన్ వారిచే హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ (రాదీ) స్టేడియంలో బాపు బాట పేరుతో నిర్వహించిన ఉపాధ్యాయ, రైతుల మరియు డాక్టర్ల సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిని గా (ఠ్ఫవ ఎవర్ ఎుఎష్టవతీ ) గవర్నమెంట్ హై స్కూల్ హుజూర్నగర్ లో మ్యాథ్స్ టీచర్ గా సేవలందిస్తున్న మొహమ్మద్ అబ్దుల్ అస్మా ముబీన్ మరియు షేక్ జాఫర్ ని సన్మానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , ట్రస్మా నేషనల్ అడ్వైజర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మరియు ఇతర అతిధులు. హాజరైన కుటుంబ సభ్యులు ఫక్రుద్దీన్ అలీ , షేక్ హాఫీజ్ మరియు షేక్ సమీన్ లు అవార్డు గ్రహీత అస్మా ముబీన్ కు శుభాకాంక్షలు తెలిపారు. వీరికి జనవిజ్ఞాన వేదిక తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కలకుంట్ల సైదులు కోశాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ ఉపాధ్యక్షులు జక్కుల వెంకటేశ్వర్లు దేవరశెట్టి నాగరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు పూర్వ రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్ అందె సత్యం జిల్లా మాజీ అధ్యక్షులు గొల్లమూడి రమేష్ బాబు, జన విజ్ఞాన వేదిక సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఏనుగుల వీరాంజనేయులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఆపదలో అండగా నిలిచిన కడకుంట్ల జగదీశ్వర్




రాయికల్ ( వాయిస్ టుడే): ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు కడకుంట్ల జగదీశ్వర్ 13వసారి రక్తదానం చేశారు. తొగరి రాధ అనే మహిళ కు త్రివమైన జర్వం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తకణాలు అవసరం కావడంతో విషయం తెలుసుకున్న జగదీశ్వర్ వెంటనే స్పందించి భారతి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జగదీశ్వర్ పిలుపునిచ్చారు. 13వసారి రక్తదానం చేయడం పట్ల పలువురు ఆయన సేవాభావాన్ని అభినందించారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 02: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినోత్సవ కార్యక్రమంలో భాగంగా "సేవా సంకల్ప అభియాన్" ప్రోగ్రాం నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఎస్సీ మోర్చా నేతృత్వంలో సోన్ మండలంలోని న్యూ వెల్మల్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సాదు ప్రభాకర్ గ్రామ సర్పంచ్ రాచకొండ సాగర్, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు అమృత్, మరియు బీజేపీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికుల సేవలను అభినందిస్తూ పార్టీ నాయకులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ ఆరోగ్యం పరిశుభ్రత కోసం ప్రతిరోజూ నిరంతరం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. వారు అందిస్తున్న పారిశుధ్య సేవల వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి వారి కృషి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నరేష్, గంగాధర్, విలాస్, నాయకులు రమేష్, నాగయ్య, నర్సారెడ్డి, శ్రవణ్ రెడ్డి, సాయన్న, సవీన్ ఉదయ్, నరసయ్య, ప్రశాంత్ తదితరులున్నారు

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**